కుని ధన్యవాదాలు తెల్పుతూ స్నేహపూర్వకంగా మాతో మాట్లాడాలని తాపత్రయపడేవారు. కోపం, చికాకనేవి వారి ముఖాలలో కనిపించేది కాదు. ఆ దంపతులు అందరూకూడ చిన్న పిల్లలనుండి ముసలివారి వరకు నవ్వు ముఖాలతో నవ్వుల పువ్వుల్లా కనిపించేవారు.

ఒసాకాలో వారంరోజులు అలా గడిచి పోయాయి. చివరి రోజు మాకు వేదాంత సొసైటీ వారు సెండాఫ్ పార్టీ యిచ్చారు. రుచికరమైన వంటలతో మంచి డిన్నర్ ఏర్పాటు చేశారు. ఆ పార్టీలో శ్రీ రఘురామయ్యగారు శ్రీకృష్ణ, సత్యభామ వేషాలతో మంచి పాటలతో అందర్నీ ఆనంద పరిచారు.

అటామీ

ప్రేమాభిమానాలతో కూడిన సొసైటీ వారి వీడ్కోలు పొంది ట్రయిన్‌లో బయల్దేరి అటామీ వెళ్ళాము. అక్కడి రైళ్ళు కూడ అతి పరిశుభ్రంగా రద్దీ లేకుండా వుంటాయి. అతివేగంగా పోయే ఆ ఏ. సి. రైళ్ళలో ఎంత దూరప్రయాణం చేసినా అలసటే తెలియదు. తలుపులు టైము ప్రకారం ఆటోమేటిగ్గా తెరుచుకోవడం మూసుకోవడం జరుగుతుంది. ట్రయిన్ లేటవటమనేది ఎరుగరు అక్కడి వారు. పంక్చ్యుయాలిటి అనే దానికి వారు చాలా ప్రాముఖ్యతనిస్తారు. టూరిస్టు బస్సుల్లోని గైడ్సు మేము సైట్ సీయింగ్‌కు వెళ్ళినపుడు బస్సులోని వారు ఎవరైన వారు చెప్పిన టైం ప్రకారం రాకుండా లేటు చేస్తే రానివారి కోసం వారు ఒకటి-రెండు నిమిషాల కంటె ఆగేవారు కాదు. అలా ఒకటి-రెండు చోట్ల గమనించాము.

చెప్పిన టైంకు రాకపోవడం వారి తప్పు. నా తప్పు కాదుగదా అనేది గైడు. అటామీ నుండి హకోనీ సుందర ప్రదేశాలన్నీ చూచాము. మరల ట్రయిన్‌లో టోకియో వెళ్ళాము.

టోక్యో

టోకియో మహా పట్టణంలో మేము

దిటర్నింగ్ పాయింట్

- "మీకిష్టం లేని వస్తువులను వెంటనే వదిలేస్తే మీ మానసిక వ్యాధి నయమవుతుంది." అన్నది లేడీ డాక్టర్ లేడీ రోగిని పరీక్షించి.

"విన్నారుగా - ఈ రోజు నుంచి వంట పని చేయండే ప్రయోజనం లేదు. లేకపోతే ఈ రోగం తగ్గదు.... మీను డబ్బు ఖర్చు తగ్గను" అంది భర్తతో లేడీ రోగి.